

క్రీడా రంగం    ఫొటో : వి. దుర్గాప్రసాద్.

"కొండామీది వెండిగిన్నె, కొక్కిరాజా కాలూ విరిగ"

## ★ వేప పూసింది ★

నట తీరేటట్లుగా చల్లని గాలినైనా వీచలేనే అని చింతించింది. ఏం చేస్తుంది - అంతా విధివిలాసం!

గోరుచుట్టుమీద రోకటి పోటన్నట్లు ఒకరోజు బ్రహ్మాండంగా ముసురుపట్టింది. మారుతుడు విజృంభించాడు. వరుణుడూ, వాయువూ కలిసి ఏమయినా చేయగలరు— ఉప్పెనలా నీరువచ్చి ముసలి వేపను మొదలంటా కోసివేయగలదు. తుపానులా గాలి వీచి వేపను, వేళ్ళతో సహా పెకలించి వేయగలదు. ఏది జరిగినా పాపకు ప్రమాదమే—

ఈ విషయాన్ని గమనించింది మంచిదైన పాపల దేవత. పాపను రక్షించటమే కాక పాపకు ప్రియమైన వేపనుకూడ రక్షించాలని నిశ్చయించుకున్నది. వెంటనే తన శక్తినంతా వినియోగించి, బలంగా వూదింది. మేఘం చెదిరిపోయింది స్నేహితుడు పారిపోయాడని విని మారుతుడు కూడ వెన్నిచ్చి పారిపోయాడు

దేవత సంతోషించి పాప ముందు సాక్షాత్కరించింది. 'పాపా, నీ వేపకేమీ ఫరవాలేదు. నీ దీక్ష వేపను రక్షించింది. ఇక లేచి అన్నం తినమ్మా' అన్నది.

పాప సమ్మతించి వేపవైపు చూచింది వేప ఆకులు రాలి దిశగా చాల దీనస్థితిలో కనపడ్డది. దేవత మోసం చేసినట్లుగా పాప భావించింది.

'ఇంకా వేప యిలాగే వున్నదేం. నన్ను మరిపించాలని చూస్తున్నావ్' అన్నది కోపంగా.

చిఱుకోపం పాప ముఖానికందం తెచ్చింది. దేవత పాపను ఒళ్ళోకి తీసుకుని 'ఇక నీ వేపకే భయమూ లేదు రెండురోజులాగు. నా స్నేహితుడు వసంతుణ్ణి పంపించి వేపను సర్వాంగ సుందరంగా చేస్తాను. నామాట నమ్ముతావా' అన్నది. పాప ఆలోచిస్తున్నది.

'దేవతల మాటలు నమ్మాలమ్మా' అని బుజ్జగిస్తూ చెప్పింది పాప తల్లి!

'ఊంయ్' మని మ్రోత చేస్తూ తల వూపింది వేప.

పాప ఒప్పుకున్నది. ఇంటికెళ్ళి కడుపునిండా అన్నంతిని, హాయిగా, అలసటతీరగా నిద్రపోయి లేచేసరికి, వేపపూవులతో చివుళ్లతో కళ్లకింతో హాయిగా కనిపించింది. పాపముఖం నిండ నవ్వేసింది. ★

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad.